RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి73 పేజీలు 04 బుధవారం 27 ఆగస్టు 2025




# బీహార్‌లో ఓటరు అధికార్ యాత్ర

మన సాక్షి గొంతుక డెస్క్ ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం (ఆగస్టు26) బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు.రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు.ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.



# కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

మన సాక్షి గొంతుక డెస్క్ పార్టీ జనహిత పాదయాత్రలో భాగంగా దొంగఓట్లతో బీజేపీ నేతలు గెలిచారు అంటూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటుగా స్పందించారు.అధికారంలో ఉంది కాంగ్రెస్ పార్టీనే కాబట్టి, దొంగఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా? అంటూ ఆయన సవాల్ విసిరారు. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో రెండు లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లు కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తుంటే కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.అయినా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెసోళ్లు కన్పిస్తే రాళ్లతో కొట్టేంత కోపంతో ప్రజలున్నారని బండి సంజయ్ అన్నారు.




# కొండపైకి ఉచిత ప్రయాణం

మన సాక్షి గొంతుక డెస్క్ తిరుపతి-తిరుమల మధ్య ఆర్టీసీ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ఇప్పటికే ఉచిత ప్రయాణ పథకం అమలులోకి వచ్చినప్పటికీ, ఇప్పటివరకు తిరుమలకు వెళ్ళే బస్సులకు ఈ అవకాశం వర్తించకపోవడం వల్ల మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజా నిర్ణయం వారికి ఉపశమనం కలిగించబోతోంది.

# దమ్ము ఉంటే కాంగ్రెస్ ఎంపీలు రాజీనామా చేయండి

మన సాక్షి గొంతుక డెస్క్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతున్నారు.. అప్పటివరకు వేచి ఉండటం వేస్ట్.. ఉన్నపళంగా శాసనసభను రద్దు చేసి ఎన్నిలకు వెళ్దామా? అనిబీజేపీ ఎంపీ రఘునందన్ రావు అడిగారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న వ్యక్తి ఏది పడితే అది మాట్లాడటం సరికాదని అన్నారు. తాము ఓట్ చోరీచేస్తే.. మీరు ఎనిమిది సీట్లలో ఎలా గెలిచారని ప్రశ్నించారు. అసలు ఓట్ చోరీ చేసే అవకాశమే ఉంటే అసదుద్దీన్ ఒవైసీని గెలవనిస్తామా? అని అన్నారు.అనవసర ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు.. దమ్ము ఉంటే కాంగ్రెస్ ఎంపీలు అందరూ రాజీనామా చేయండి.. మేము కూడా ఎనిమిది మంది ఎంపీలం రాజీనామా చేస్తాం.. కొత్త ఓటర్ లిస్ట్‌తో మళ్లీ ఎన్నికలకు వెళ్దాం అని సవాల్ చేశారు.




# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..

## కాళేశ్వరం నివేదికపై చర్చ..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో మరోసారి రాజకీయాలు హీటెక్కనున్నాయి. అసెంబ్లీ వేదికగా అధికార , ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# 33 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేస్తాం




మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు. రూ.33 కోట్లు చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టి మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు

# సాదాబైనామాల క్రమబద్ధీకరణకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్




మన సాక్షి గొంతుక డెస్క్ సాదాబైనామాల క్రమబద్ధీకరణకు హైకోర్టు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10 వరకు స్వీకరించిన దరఖాస్తులకు అంగీకారంతెలిపింది.సాదాబైనామాల క్రమబద్ధీకరణకు 2020 అక్టోబర్ 10న ప్రభుత్వం జీవో విడుదల చేయగా.. దానిపై హైకోర్టు అదే ఏడాది నవంబర్లో స్టే విధించింది. ప్రభుత్వ వివరణతో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు తాజాగా అనుమతించింది.

# గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను జాగ్రత్తగా పాటించాలి



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ గోదావరిఖని : టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి అధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్, గోదావరిఖని టూ టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏ.సి పి ఎం. రమేష్ ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... మండవం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు. మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి. నిపుణలతో పనులు చేయించండి. మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు డీజే లకు అస్సలు అనుమతి లేదు. రాత్రి 10 గంటల తర్వాత మైడ్ వాడొద్దు మైకు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉండాలి మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ సేఫ్టీనిబంధనలను పాటించాలి వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలి. భక్తుల తాకిడికి తగినట్లు మండపాల దగ్గర ఏర్పాట్లు తప్పనిసరి. గణేష్ మండపాల వద్ద ఇతర మతాలను, వ్యక్తులను, కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం, పాటలు ప్లే చేయడం చేయుదూడురు గణేష్ మండపాల వద్ద చట్ట మతిరేకమైన కార్యకలాపాలకు పాల్పదకూడదు. గణపతి మండపాలు ఏర్పాటు చేసే దగ్గర కచ్చితంగా రెండు డ్రంబుల వాటర్ తో ఉండాలి ఒక ఐదు బస్త్రాలలో ఇసుక తప్పనిసరిగా అందుబాటులో ఏర్పాటు చేయాలి అనుకోని అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఉపయోగపడతాయి. రాత్రి పడుకునేటప్పుడు అచ్చితంగా మండవలను కర్టెన్స్ తో, కానీ ఏదైనా రకులు, ఇతర వస్తువులు అడ్డుపెట్టాలి. లోపలికి జంతువులు గాని లేదా ఇతర వ్యక్తులు లోపలికి రాకుండా, దేవుని వద్ద దీపాలు ఉంటాయి కనుక గాలి కి అన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కనుక భద్రత దృష్ట్యా క్లోజ్ చేసుకోవాలి. వాహనాలుపార్క్ చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్కు ఆటంకం కలిగించరాదు. మండపాల దగ్గర తగిన శుభ్రత పాటించాలి. పాయింట్ బుక్ ఎర్పాటు చేసుకోవాలి. మండపం నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా). మరియు కమిటీ ప్రెసిడెంట్/ కన్వీనర్ సెక్రటరీ ఎవరో స్పష్టంగా నమోదు చేయాలి. అనుమానాస్పద వ్యక్తుల రదలికలు పోలీసులకు తెలియజేయాలి. రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ నిలిపి వేయాలని తెలిపారు. దీక్షలు నిషిద్ధమని పేర్కొన్నారు. మండపాల వద్ద పర్యవేక్షణ కోసం కమిటీ సభ్యులు ఇద్దరు ఎల్లప్పుడు ఉండాలన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద భక్తి భావంతో అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఏసీపీ హెచ్చరించారు. గణపతి మండవ నిర్వాహరులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని పోలీసు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరి ఇన్స్పెక్టర్ ప్రసాదరావు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు. ( యూరియా) హరి గోస

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా.అన్నం పెట్టే అన్నదాతల కంట కన్నీరు. మార్పు అంటే నా ఇదేనా యూరియా ఇవ్వడానికి రైతుకు. కండిషన్ల....వ్యవసాయ



అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేవా ప్రభుత్వానికి (ఏ ఐ కె ఎం ఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి డిమాండ్రాష్ట్రంలో యూరియా కొరతతో అన్నం పెట్టే రైతులు అన్నదాతలు అల్లాడుతుంటే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యం వ్యవహరించడం చూస్తుంటే రైతుల పట్ల ఎంత జాలి దయ అభిమానం ఉందో అర్థమవుతుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్ భీమన్న ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర ముందస్తు ప్రణాళికలు ఉంటాయి కదా వరి పత్తి మొక్కజొన్న తదితర విత్తనాలు ఎన్ని హెక్టార్లలో వేస్తారు గత సంవత్సరం ఈ సంవత్సరం సరిపడు సాగునీరు ఉన్న యూరియా కరువై పంటలు వేసిన నాట్లు వేసినట్టుగానే ఏమాత్రం పెరగకుండా వేసిన పంటలకు పెట్టుబడులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని రైతులు రోజుల తరబడి సహకార సంఘాల కార్యాలయాలు ముందు బారులు కట్టి ఆఫీసులో చుట్టూ లైన్ లో నిలబడి యూరియా కోసం యూరియా కోసం రైతులు కంట కన్నీరు పెడుతున్న ప్రభుత్వం మాత్రం కనికరించడం లేదని వెంటనే యూరియా అందుబాటులోకి తేవాలని ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్ భీమన్న డిమాండ్ చేశారు విప్లవ అభివందనాలతో ఎల్ భీమన్న అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐ కె ఎం ఎస్)



# గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

మన// సాక్ష// గొంతుక// గోదావరిఖని//ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతంగోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వడిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలని కళాశాల ఎదుట సోమవారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోనే ఉస్మానియా యూనివర్సిటీని తలపించే విధంగా డిగ్రీ కళాశాల ఉందని, అలాంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంను మెడికల్ కళాశాలకు కేటాయించి, డిగ్రీ కళాశాలకు మైదానం లేకుండా గత ప్రభు త్వం కుట్ర చేసిందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎంతోమంది విద్యార్థులు పోలీస్, ఆర్మీ ఉద్యోగాలకు సాధించారని, గ్రౌండ్ లేకపోవడం వల్ల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంటనే ఎన్సిసి, ఎన్ఎస్ఎస్కు పెట్టింది పేరన్నారు. రామగుండం ఎమ్మెల్యే ప్రభుత్వ డిగ్రీ కళాశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత విద్యాధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ను చదును చేసి విద్యార్థులకు వినియోగంలోకి తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయ కులు గోడిసెల ప్రణీత్, జస్వంత్, అభిషేక్, సజన్, సాయి చరణ్, రేహాన్, రామ్ చరణ్, రతిక్,భరత్, ఆర్య, అజయ్, అవినాష్, నిరీక్షిత, చైత్ర, సింధుజ, వైశాలి, చైతన్య, సిరివెన్నెల, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ తెరిస్సా జయంతి వేడుకలు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్

స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో మదర్ తెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ బి. అంజన్ బాబు మదర్ తెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ,మదర్ తెరిస్సా మానవతా సేవలకు చేసిన త్యాగం యువతకు మార్గదర్శకం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రేపు జరగనున్న గణేశ్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని,వినాయక మండపాల్లో మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలి అని పిలుపునిచ్చారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మట్టి వినాయకాలు వలన పర్యావరణానికి మేలు జరుగుతుంది.కానీ ప్లాస్టిక్ వినియోగం వల్ల నీటి కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతాయి అని వివరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. చందు,ఇంచార్జ్ డి శ్రీనివాస్ రావు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 93 రద్దు చేయాలి

## బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 26 హైదరాబాద్ గౌడ కులస్తులకు వ్యతిరేకంగా ఉన్న జీవో నెంబర్ 93 రద్దు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.కల్లు దుకాణాలను వెంటనే తెరిపించాలని కల్లుగీత సొసైటీ లకు వైన్స్ బార్ల కేటాయింపులు 25 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని వాటికి 50% సబ్సిడీ ఇచ్చి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వ్యవసాయం చేనేత తర్వాత అత్యధిక ముందుకి ఉపాధి కల్పిస్తున్నది కల్లు గీత అమ్మకాలు మాత్రమేనని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అనవసర జీవోలు తేవడం గీత కార్మికుల పొట్ట కొట్టడం ఏమిటి అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కల్లు సొసైటీలకు తక్షణమే ఎన్నికలు జరిపించాలని కల్లు గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలని తాటి ఈత చెట్లపై నామమాత్రపు పన్ను వసూలు చేసి తాటి ఈత చెట్లపై గీత కార్మికులకు హక్కు కల్పించాలని కల్లుగీత పరిశ్రమను కుటీర పరిశ్రమగా గుర్తించి శీతల పానీయం మాదిరిగా ప్రభుత్వమే నీరాను మార్కెటింగ్ చేయించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.



# స్థానిక ఎన్నికల నేపథ్యంగా ప్రత్యేక సమావేశం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు

ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల గురించి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లి రామ్మోహన్ ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెవుల మల్లేశం, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరు భారత్ ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ అన్వర్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బి ఆర్ ఎస్ వి ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఎండి నవాజ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంచం నర్సింలు,ముక్క మల్లయ్య, జాహింగిర్ కోడె శ్రీనివాస్, శెరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# తన్నీరు శ్రీకాంత్ పై దాడిని ఖండిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 26 హైదరాబాద్ కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై దాడి జరిగిన ఘటన న్యాయవాద సమాజంలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై దాడిని ఖండిస్తూ సివిల్ కోర్టు క్రిమినల్ కోర్టు సహా నగరంలోని నాంపల్లి మేడ్చల్ కూకట్ కోర్టుల్లో న్యాయవాదులు విధులను బహిష్కరించారు న్యాయవాదులు రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు అవసరమైతే రాజ్యాంగబద్ధంగా పోరాటం చేస్తామని న్యాయవాదులు డిమాండ్ చేశారు. తన్నీరు శ్రీకాంత్ పై దాడి జరిపిన నిందితులను పట్టుకొని న్యాయస్థానానికి అప్పజెప్పాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది న్యాయవాదులు కోర్టు ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు.

# రైల్వే బ్రిడ్జి వద్ద ఇరుక్కుపోయిన గణేష్ విగ్రహం



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 26 హైదరాబాద్ నగర వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలకు ప్రజలు పెద్ద ఎత్తున ప్లాన్ చేసుకుంటుండగా భారీ విగ్రహాలు తీసుకొస్తున్న క్రమంలో ఫ్లై ఓవర్లు రైల్వే బ్రిడ్జిల వద్ద గణేష్ విగ్రహాలు ఇరుక్కుపోయి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. ఇది ట్రాఫిక్ పోలీసులకు లా అండ్ ఆర్డర్ పోలీసులకు పెద్ద తలనొప్పిగా మారింది. మంగళవారం లోతుకుంట రైల్వే బ్రిడ్జి వద్ద పెద్ద గణేష్ విగ్రహం ఇరుక్కుపోయింది దీంతో తిరుమలగిరి లోతుకుంట ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి గణేష్ విగ్రహం వాహనాన్ని భూదేవి నగర్ వైపు దారి మళ్ళించారు పోలీసులు వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని భారీ విగ్రహాలు తరలించడంలో జాగ్రత్తలు పాటించాలని ప్రజలను పోలీసులు కోరుతున్నారు.

# ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత




మన సాక్షి గుంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 విజయ భాస్కర్గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తో కలిసి మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ సమతుల్యాన్ని కాపాడి భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు ప్రభుత్వం వనమహోత్సవం ద్వారా పచ్చదనాన్ని పెంపొందిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నందున భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొని పచ్చదనాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలోనూ మొక్కల పెంపకంపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఇది ఒక కార్యక్రమం కాదని,మన సమాజ బాధ్యతగా భావించాలని సూచించారుజిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గద్వాల్ జిల్లా అటవీ విస్తీర్ణం తక్కువగా ఉండటంతో,అందరూ జిల్లాలో పచ్చదనం పెంపొందించి ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజల ఉద్యమంగా మారాలని, అందరూ సమిష్టిగా ముందుకు రావాలని కోరారు. ప్రతి ఒక్కరు కనీసం పది మందికి చెట్లు నాటమని చెప్పాలని, ఆ పది మంది మరికొందరికి చెప్పాలని,ఈ విధంగా అవగాహన విస్తరించి భావితరాలకు శుభ్రమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని అన్నారు.జిల్లాకు కేటాయించిన 15 లక్షల మొక్కల లక్ష్యంలో ఇప్పటి వరకు 88 శాతం పూర్తి అయిందని తెలిపారు. జూలై%-%సెప్టెంబర్ నెలల్లో సమృద్ధిగా వర్షాలు ఉండే ఈ సమయంలో అన్ని శాఖలు తమ లక్ష్యాలను పూర్తిగా సాధించి, నాటిన ప్రతి మొక్కను భాధ్యతగా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా అటవీ అధికారి కె.ఏ.వి.ఎస్.ప్రసాద్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్.మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించిందని తెలిపారు.గద్వాల్ జిల్లాలో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖకు 6.8 లక్షలు,హార్టికల్చర్ శాఖకు 2 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు 3.6 లక్షలు,మున్సిపాలిటీలకు 6 లక్షల మొక్కల లక్ష్యాలు కేటాయించబడ్డాయని వివరించారు.ఇప్పటికే జిల్లాలో గణనీయమైన లక్ష్య జరగిందని తెలిపారు.ఈ రోజు మేడికల్ కళాశాల ఆవరణలో 100 చెట్లు నాటుతున్నట్లు తెలిపారు. గద్వాల్ అటవీ ప్రాంతం తక్కువ విస్తీర్ణంలో ఉన్నందున,నాటిన ప్రతి మొక్కను ప్రాణంలా భావించి కాపాడుకోవాలని సూచించారు. ప్రజలు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మహబూబ్ ఖాన్, హాస్పిటల్ సూపరిండెంట్ ఇందిరా, కళాశాల సూపరిండెంట్ నాగేశ్వర్ రావు,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మదర్ తెరెసా జయంతి వేడుకలు

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా.ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలోశ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో తెరెస జయంతి వేడుక.మదర్ తెరెస చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.విద్యార్థులకు మదర్ తెరెసా సేవలను వివరించారు.విశ్వ మాతృ మూర్తి మదర్ తెరెసా నూట పదిహేనోవా జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అడ్డగుంట్ట పల్లి, గోదావరిఖని శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో తేరేసా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా మదర్ తేరేసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖ సామాజిక కార్యకర్త ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్, పాఠశాల కారస్పొండంట్, ప్రిన్సిపాల్ సూర్యదేవర వెంకటేశ్వరరావు-జ్యోతి లు మాట్లాడినారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే సేవ దృక్పధన్ని అలవార్చుకోవాలని అన్నారు. సామాజిక సేవ రంగములో మదర్ తేరేసా చేసిన సేవలను వెళ్లకట్టలేనివాని తెలిపారు.ఆమె పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ సేవ చేసిందని వివరించారు.ఎన్నో కష్టాలు, అవస్థలు పడి నిస్సహాయులకు నిరాశ్రయుకు, వృద్ధులకు, దివ్యంగుల కోసం ఆశ్రమలు నిర్మించారని తెలిపారు. ఆమె చేసిన నిస్వార్థ సేవలకు భారత రత్న, నోబెల్ బహుమతులు పొందరని వివరించారు. ఈ కార్యక్రమం లో నిర్వాకులు విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు



# వాలీబాల్ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్టు....

జగిత్యాల జిల్లాగొల్లపెల్లి మండలం ఆగష్టు 26 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామానికి చెందిన యువకులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు పాల్గొనడానికి వెళ్తున్న చిల్వకోడూరు గ్రామ వాలీబాల్ క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ వాలీబాల్ క్రీడలకు సంబంధించిన టీ షర్ట్ లు,వాలీబాల్ నెట్ నీ స్పాన్సర్ చేసి వారికి గొల్లపెల్లి మండల ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్ కిట్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుండి బుజ్జన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య పాక్స్ డైరెక్టర్ సికినికాంతం నాగయ్య నక్క కొమురయ్య ,చొప్పదండి చంద్రయ్య ఎస్.కె ఫక్రుద్దీన్ గడ్డి కొమరయ్య అల్లాడి వేణు ఏదుల గంగయ్య గుండి శేఖర్ తాండ్ర స్వామి నక్క సతీష్ తోట్ల సురేష్ భూసారపు వెంకటేష్ ముద్దం సాయికుమార్ ఎండి నిజాముద్దీన్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు ఇలాంటి క్రీడలలో పాల్గొనాలని ఇతర వ్యసనాలకు అలవాటు పడకూడదని వారికి సూచించారు

# చేగుంట అంబేద్కర్ సాక్షిగా గ్రామపంచాయతీ నిర్లక్ష్యం

### మలేరియా, దోమల వల్ల, ప్రమాదం పెరుగుతుంది,





చేగుంట మన సాక్షి,గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 26 చేగుంట గ్రామ పంచాయతీ దగ్గర నుండి గ్రామాల వరకుపారిశుద్ధ్యం దారుణ స్థితిలో ఉంది. ఎక్కడ చూసినా చెత్త, పిచిగడ్డి,దర్శనం కలిగిస్తుంది. చేగుంట పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చుట్టుపక్క ఉన్న కాలనీవాసు లు,బీభత్సంగా చెత్తతో పాటు మద్యం బాటిల్లు అంబేద్కర్ విగ్రహం ముందు వేస్తున్నారు, ఈ విషయం పైన అనేకసార్లు ఇక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు ఎన్నోసార్లు అధికారులకు అంబేద్కర్ విగ్రహం దగ్గర చెత్త వెయ్యనీయకూడదని విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు చెత్త దోమల, వల్ల, మలేరియా, జ్వరం లాంటిది వస్తాయని ఆటో డ్రైవర్ భయాందోళన పడుతున్నారు, ఈ విషయం పైన అధికారులు వెంటనే స్పందించగలరని వారు కోరారు,ఈ కార్యక్రమంలో, ఆటో డ్రైవర్ కట్ట శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌడ్, శ్రీకాంత్, పాల్గొన్నారు,





## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 26 హైదరాబాద్ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు మంగళవారం నాలుగో ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పరిశీలించారు. ఫంక్షన్ హాల్లో పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఉపయోగపడుతుందని ఉద్దేశంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఫంక్షన్ హాల్ నిర్మించిందని ఆయన గుర్తు చేశారు. ఫంక్షన్ హాల్ లో శుభ్రత పాటించకపోవడం సహా బయట వ్యక్తులు అపరిశుభ్రం చేస్తుంటే సెక్యూరిటీ ఏం చేస్తుందని ఆయన అధికారులను నిలదీశారు. నిరుపేదలకు ఉపయోగంగా ఉండాలని నిర్మించిన ఫంక్షన్ హాల్ ను శుభ్రత ఉంచాలని ఆయన కోరారు. అలాగే నూతనంగా నిర్మితమవుతున్న వంద పడకల ఆసుపత్రి పనులను కూడా ఆయన పరిశీలించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రజలకు ఉపయోగపడాలని ఉద్దేశంతో వేల కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించామని ఆ పనులు తొందరగా పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ స్థానిక నాయకులతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల్,ఆగస్టు 26.ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి. విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కి మట్టి గణపతితో

# స్వాగతం పలికిన నాయకులు

### మహేశ్వరం మండల తహసిల్దార్ గా చిన్న అప్పలనాయుడు



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి తహసిల్దార్ చిన్న అప్పలనాయుడు కి మట్టి గణపతి తో స్వాగతం పలికిన నాయకులు కడల భాస్కర్... అమీర్పేట్ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మట్టి గణపతి విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది అలాగే వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు, ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల రమేష్ ఇమ్మడి ప్రవీణ్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా స్వయం సేవక్ సంఘ్ శతబ్ది ఉత్సవాలు...



ఖిల్లా ఘనపూర్ మండల్ ఆగస్టు 26మనసాక్షి గొంతుక :)హిందూధర్మం, హిందూ సంస్కృతిని పరిరక్షిస్తూ సర్వాంగీణ ఉన్నతిని సాధించి, భారత దేశాన్ని స్వశక్తి దేశంగా, విశ్వగురువుగా నిలబెట్టడానికి ఎఆర్.ఎస్.ఎస్. 1925 సం? నుండి శాఖ అనే మాధ్యమం ద్వారా వ్యక్తినిర్మాణం, హిందూసంఘటన పని నిరంతరం చేస్తున్నది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వివిధ రంగాలలో, వివిధ సంస్థలను నెలకొల్పి దేశభక్తి, స్వాభిమానంగల కార్యకర్తలను తయారు చేస్తున్నది.సంఘం వికాసంతో పాటు దేశ అంతర్గత వ్యతిరేక శక్తులను అదిగమించి, ప్రపంచదేశాలలోని హిందువులను సంఘటితం చేస్తూ అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఎ నిలబడినది. రాబోయే విజయదశమి నాటికి ఆర్.ఎస్.ఎస్ ప్రారంభించి 100 సం?లు అవుతున్న సందర్భంగా ప్రతి గ్రామానికి హిందుత్వ జాగరణ. సంఘ వ్యాప్తి జరగడానికి ఎ శతాబ్ది కార్యక్రమాలను నిర్వహించబోతున్నది. ఇట్టి కార్యంలో స్వయం సేవక్ గా, హిందువుగా పాల్గొనటం మన అదృష్టంగా భావించి ఈ విస్తృతస్థాయి కార్యక్రమంలో ఎ సహృదయంతో పాల్గొనాలని రాష్ట్రీయ స్వయం సేవక్ంఘ్, ఘనపూర్ ఖండ సాదరంగా ఆహ్వానిస్తున్నది



## మట్టి గణపతిని పూజిద్దాం

## పర్యావరణాన్ని కాపాడుదాం

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మట్టి గణపతిని పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ.. మట్టి గణపతిని పూజిద్దాం పర్యవరణాన్ని కాపాడుదాం అంటూ విద్యార్థిని విద్యార్థుల కు మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా మన పర్యావరణం మన ఆరోగ్యంగా ఉండాలంటే.. మట్టి గణపతులనే పూజించాలని తెలియజేస్తూ.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన సమతా ప్రకాష్

## మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు అందజేసిన జువ్వాడి నర్సింగరావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 26 :కోరుట్ల పట్టణ 13వ వార్డుకు చెందిన గోడికే హర్ష అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన వారు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో సంప్రదించి మూడు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించడం జరిగింది. అందుకు సంబంధించిన ఎల్ఓసి మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బాధితుడి తండ్రి గోడికే రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు 13వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మట్టి గణపతి పంపిణీ

### కార్యక్రమంలోపాల్గొన్న మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు రాజు గొల్లూరు ( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఘట్టుపల్లి వీర హనుమాన్ టెంపుల్ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మహేశ్వరం పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం పర్యావరణానికి మంచిది మరియు స్థానిక కళాకారులకు ప్రోత్సహించినట్టు ఉంటుంది. అందరూ సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పెట్టాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్,ఆవుల రమేష్, మంత్రి బాలరాజ్,బొల్లు కుమార్,యూత్ కాంగ్రెస్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు సుధాకర్, నాగేందర్, భాస్కర్, రవీందర్, రాజశేఖర్, ఆకాష్, విజయందర్,రాజు నాయక్, గణేష్ మరియు శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

# జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

డిఎస్పీ రఘుచందర్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సి ఐ సుధాకర్, ఎస్సైలు సధాకర్, సుధీర్ రావు,గీత, రాజు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 26 ఆగష్టు మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఈ రోజు జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.ఎస్ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 యస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5 యస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని రూరల్ సి .ఐ సుధాకర్ కి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్సైలు సధాకర్, సుధీర్ రావు,గీత,రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ని.. సన్మానించిన సి హెచ్ యాదయ్య



మహేశ్వరం నూతన తహసిల్దార్ గా.. అప్పలనాయుడు

మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ అప్పలనాయుడుని సన్మానించిన మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పేద ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని తెలియజేస్తూ మహేశ్వరం మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు



## అందెల కు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో... నేటి నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వహించనున్న ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామస్తులు నవారు శ్రీనివాస రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, శంకర్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న దివ్యాంగుల మహాగర్జన విజయవంతం చేయండి

### బెజ్జంకి సతీష్ మాదిగ జిల్లా అధికార ప్రతినిది



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండల కన్వీనర్ ముప్పారపు రామస్వామి దివ్యాంగుల ఎడిపెల్లి శ్రీనివాస్, ఆధ్వర్యంలో వృద్ధులు దివ్యాంగులతో సమావేశం మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామం లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బెజ్జంకి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు 4000 నుండి 6000 వరకు వృద్ధులకు బీడీ పెన్షన్, గీత,నేత, కార్మికులకు 2000 నుండి 4000 రక్త హీనత కలిగిన వారికీ 15000 వరకు పెంచుతామని నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయండి అని పిలుపునిచ్చారు . పెన్షన్లు పెంచకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ముప్పారపు అశోక్, కో కన్వీనర్ కొత్తూరి చంద్రయ్య, చిర్ర రాజమల్లయ్య, కట్కూరి రాజమల్లయ్య, కట్కూరి నచ్చయ్య,పొన్నం హన్మండ్లు, పందిరి గంగవ్వ, కొండూరి లక్ష్మినర్సు, జంబార్తి భీమక్క, కట్కూరి పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీవీఎం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో లంకా కొండయ్యకు చిరు సత్కారం





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్య తన సామాజిక సేవల ద్వారా ఎంతోమందికి సహాయం అందిస్తూ,ఉద్యోగ బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తిస్తూ ఆరోగ్య శాఖలోని ప్రభుత్వ పథకాలను తన జానపద కళల ద్వారా ప్రజలకు వివరిస్తూ అందరి మన్నలను చూరగొన్నందుకు ఇటీవల జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవ అవార్డు ఇచ్చిన సందర్భంగా మధిర టివిఎం ప్రభుత్వ హైస్కూల్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు లింగంపల్లి వెంకాయమ్మ, క్లబ్ సభ్యులు చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ఉద్యోగంలో చేరినప్పటి నుంచి జానపద కళల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముఖ్యంగా ఎయిడ్స్ పేషెంట్లకు వెన్నుదన్నుగా ఉండి వారి మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తూ ఎంతోమంది పేదలు, అభాగ్యులకు చాలామంది దాతల ద్వారా ఆర్థికంగానూ,పాత బట్టలు సేకరిస్తూ వాటిని పేదలకు పంచుతూ ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గాను ప్రభుత్వం ఇచ్చిన ఈ అవార్డును ప్రజలకు అంకితం చేస్తున్నానని,నా మీద అభిమానంతో వాకర్స్ క్లబ్ సభ్యులందరూ నన్ను గౌరవించి సత్కరించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పటం జరిగింది.



## మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపల్ పరిధి జల్ పల్లి గ్రామంలో మున్సిపల్ కార్మికుడు యంజల అశోక్ తేదీ14/8/ 2025 నాడు అనారోగ్యంతో మరణించడం జరిగింది అది తెలుసుకున్న బిజెపి పార్టీ. 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎనగండ్ల ప్రశాంతి శ్రీధర్ గౌడ్. యంజల అశోక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జల్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు మనోజ్ కుమార్. చింతకింది ప్రవీణ్ పాల్గొన్నారు



## సబ్ రిజిస్టర్ ఆఫీస్ తరలింపును వ్యతిరేకిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం న కేంద్రంలోని ప్రజలకు 01-06-1969 నుండి అందుబాటులో ఉన్న సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను మహేశ్వరం నియోజకవర్గంలోని మంఖాల్ కు తరలించే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుందని, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకొస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నిర్మాణం మొదలుపెట్టిన భవనాన్ని పూర్తి చేయకుండా ఉన్న కార్యాలయాలను నియోజకవర్గం నుండి తరలిస్తే నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవడమే కాకుండా ఉపాధి అవకాశాలు కోల్పోతామని కలెక్టర్ కు సవివరంగా తెలిపి ఈ నిర్ణయాన్ని తక్షణమే ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సత్తు వెంకట రమణారెడ్డి, ఏర్పుల చంద్రయ్య, కర్నాటి రమేష్ గౌడ్, ఓరుగంటి యాదయ్య గౌడ్, పాచ్య భాష, మడుపు వేణుగోపాలరావు, చిలకల బుగ్గ రాములు, జర్కోని రాజు, మాజీ ఎంపీపీ కృపేష్, శివ, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.



## ఎన్ ఎఫ్ బీ ఎస్ దరఖాస్తులు చేసుకోవాలని మండల ఎమ్మార్వో సూచన

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:మండలంలో ఎన్ ఎఫ్ బీ ఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మండల తాసిల్దార్ పి. శ్రీనివాస్ సూచించారు. పేద కుటుంబాల్లో ముఖ్య ఆర్థిక ఆధారమైన వ్యక్తి ఆకస్మిక మరణం చెందిన సందర్భాల్లో ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ పథకమే ఎన్ఎఫ్బీఎస్ అని తెలిపారు.

18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు గల కుటుంబ ప్రధానులు సహజ మరణం లేదా ప్రమాదవశాత్తూ మృతిచెందినప్పుడు కుటుంబానికి 20,000 రూపాయల ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. అర్హులైన కుటుంబాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మరణ ధృవపత్రం తదితర అవసరమైన పత్రాలతో మండల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఈ పథకం ద్వారా ఎక్కువ మంది పేద కుటుంబాలు లబ్ధి పొందేలా ప్రజలు ముందుకు రావాలని ఎమ్మార్వో కోరారు.



## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామంలోని రామాలయంలో కస్తూరి ఫౌండేషన్ వారి సౌజన్యంతో మంగళవారం చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎస్సై పసుపులేటి మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,అందుకు ఇంటింటా మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పుస్కూరి విక్రమ్ రావుని భారీ మెజారిటీతో గెలిపిద్దాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి:మందమర్రి, ఆగస్టు 26.మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఎన్నికల్లో మంత్రి వివేక్ , బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ , ఎంపీ వంశీకృష్ణ బలపరిచిన పుస్కూరి విక్రమ్ రావు పులి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వారికి మద్దతు తెలిపిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.. చిక్కిరి శ్రీకాంత్

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

( మన సాక్షిగొంతుక ప్రతినిధి రంగారెడ్డి ఆగస్టు 26:)రంగారెడ్డి జిల్లా తెలంగాణ అసైన్డ్ భూమి సమితి ఉపాధ్యక్షులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.....వినాయక చవితి ప్రతీ యేడు లాగే ఈ సంవత్సరమూ వస్తుంది.మనం మళ్లీ ఆయన విఘ్నాధిపతి అని,మూషిక వాహనుడని,పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని చెప్పుకుంటాం.ఇంతలో నిమజ్జనానికి ముహూర్తం వస్తుంది. స్వామి వారి ప్రతిమల్ని నీళ్లలో కలిపేస్తాం.అంతటితో మన భక్తి పారవశ్యం గంగపాలై సమాప్తమైపోతుంది! అసలు గణపతి వృత్తాంతం నుంచి ఇంతకంటే కొత్తగా తెలుసుకునేది ఏం లేదా? లంబోదరుడి ఉదార కోణం అంటూ ఏం లేదా? వినాయకుడు కూడా ఇతర అందరు హిందూ దేవుళ్లలాగే ఎన్నో మర్మాలు దాచుకున్న వాడు! ఊరికే కోరికలు కోరుకుని ఆయన దయతో నేర్చుకోవటం కాదు... ఆయన నుంచే మనం ఎంతో ప్రేరణ పొందవచ్చు! దీనికి భక్తితో పాటూ కాస్త శ్రద్ధ కూడా అవసరం.ఒక ప్రేరణగా తన వృత్తాంతంతో ఎన్నో మంచి లక్షణాలు నేర్పుతాడన్నదీ అంతే నిజం! అవి శివుడ్ని ఎదిరించిన ధైర్యం కావొచ్చు, స్కందుడ్ని ఓడించిన తెలివి కావొచ్చు, వ్యాసుడ్ని మెప్పించిన వేగం కావొచ్చు, రావణుడ్ని మోసగించిన సమయస్ఫూర్తి కావొచ్చు. మనకు నేర్చుకోవాలనే శ్రద్ధే వుండాలిగాని లంబోదరుడు బోధించే పాఠాలెన్నో!!... సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్



## డివిజన్ వన్ డే లీగల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో సత్తా చాటిన వెంకట్ సాగర్

మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 విజయ భాస్కర్హైదరాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన క్రికెట్ వన్ డే 50 ఓవర్స్ మ్యాచ్ లో 9వ ఓవర్ లో 5 వికెట్లు తీయడం జరిగింది. అలాగే ఫస్ట్ మ్యాచ్ లో 3 వికెట్లు తీయడం జరిగింది. మ్యాచ్ గెలుపు కు ముఖ్యమైన పాత్ర పోషించి గెలుపు కారణం అయిన పి.వెంకట్ సాగర్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు టీం సభ్యులు మరియు కోచ్ బి శ్రీనివాసులు. ఈ సందర్భంగా వెంకట్ సాగర్ కు కుటుంబ సభ్యులు ఆనందముతో సంతోషం ను వ్యక్తపరిచారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బాధ్యతగా వ్యవహరించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటి పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఇన్స్పెక్షన్ చేశారు. ఇన్స్పెక్షన్‌లో భాగంగా డిసిపి సునీత రెడ్డి పోలీసు సిబ్బంది పనితీరును పరిశీలించి, మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పనితీరును మెరుగుపరుచుకోవాలని, పలు సూచనలు చేశారు. తరువాత పోలీస్ స్టేషన్ రికార్డులు, దర్యాప్తులో ఉన్న కేసు ఫైళ్లు పరిశీలించారు. అదేవిధంగా ప్రజా సమస్యలను చురుకుగా పరిష్కరించడంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు. నేరాల నివారణ, మహిళా భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలను పెంచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ శుభ్రత, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులు వేగవంతమైన దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వంటి అంశాలపై సిబ్బందికి విలువైన మార్గదర్శకాలు అందించారు. కార్యక్రమలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసిపి కెవిపి రాజు, ఫార్మాసిటీ సిఐ సత్యనారాయణ, ఎస్సై లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, ఆగస్టు 26.వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ పిలుపునిచ్చారు.మందమర్రి ఏరియాలో స్థానిక సి ఈ ఆర్ క్లబ్ లో మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు, పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి మందమర్రి ఇన్చార్జి బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకటరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు బానయ్య, పాల్గొన్నారు.

# రోడ్డుపై ధర్నా సర్కారు దిష్టిబొమ్మ దగ్ధం



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో మంగళవారంపార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు ,రైతులు రామగుండం పట్టణం అయోధ్య నగర్ లో గల ప్రాథమిక సహకార సంఘం బ్రాంచి కార్యాలయంలి ముందు రోడ్డుపై ధర్నా చేసి, రాష్ట్ర సర్కారు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపిన అనంతరం మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రైతులు ఏనాడు కూడాయూరియా కోసం రోడ్డుపైకి సహకార సంఘాల కార్యాలయాల ముందు క్యు లైన్లు కట్టలేదని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారుఇతర రాష్ట్రాల నుంచి ముందు చూపుగా యూరియా తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచిన రైతు బిడ్డ కెసిఆర్ అని ఆయన గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు రైతులకు అన్ని సంక్షేమ పథకాలతో పాటు ఎలాంటి లోటు పాట్లు రానివ్వమని చెప్పిన కాంగ్రెస్ సర్కారు సీఎం రేవంత్ రెడ్డి రైతులు యూరియా కోసం రోజుల తరబడి ఇబ్బంది పడుతూ ఉంటే చోద్యం చూస్తున్నాడని ఆరోపించారు.. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేస్తామని పొగడటం తప్ప రైతుల బాధలు పట్టించుకోకుండా యూరియా కొరత నివారించడం లేదని అసలు ఆలోచించడమే చేయడం లేదని ఇది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పాలన రైతు వ్యతిరేక పాలన అంటూ మాజీ ఎమ్మెల్యే చందర్ మండిపడ్డారు ఇక కేంద్రం సర్కారు సింధూర ఆపరేషన్ పాకిస్తాన్ యుద్ధం ఫలితంగా యూరియా తర్వాత వచ్చిందని పబ్బం గడుపుకుంటూ ఉందని ఒకరూ రాహుల్ గాంధీ నీ ప్రధాని అని మరొకరూ ఆపరేషన్ సింధూర అని కాలం వెల్లదిస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.. కాంగ్రెస్, బిజెపిలు ...రైతు వ్యతిరేకులని మాజీ ఎమ్మెల్యే చందర్ ఆరోపించార వేసిన పంటలకు యూరియా కొరతతో రైతులు గ్రామాలకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను బిజెపి నాయకులను నిలదీస్తున్నారని రైతుల వ్యతిరేకతను చవిచూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చందర్ అన్నారు వెంటనే యుద్ధ ప్రతిపాదికన రైతులకు కావలసిన యూరియా నిలువలను చేయని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలను చేస్తామని అన్నారు.. గ్రామాలకు వచ్చే కాంగ్రెస్,బిజెపి నేతలను, ప్రజా ప్రతినిధులను యూరియా కొరతపై ప్రజలు రైతులు నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే చందర్ కోరారు... ఈ యొక్క కార్యక్రమంలో గోపు ఐలయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ, రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు,కుమ్మరి శ్రీనివాస్,బండారి ప్రవీణ్,అర్షణపల్లి శ్రీనివాస్,కొల్లూరు సతీష్,గంగాధరి రాములు,నాయకులు నారాయణదాసు మారుతి,నీరటి శ్రీనివాస్,మద్దికుంట శంకర్,ఈసంపల్లి తిరుపతి,శివరాత్రి గంగాధర్, కరివేద శ్రీనివాస్ రెడ్డి,మేకల కొమురయ్య,ఆర్షన పెల్లి రాజు,నిమ్మరాజుల రవి, ఆసాది వేణుగోపాల్, మాచర్ల నరేష్,ఎండి నయీమ్,ఎండి ఖలీల్, ఆర్షనపెల్ల శ్రీకాంత్, బండి చంద్రయ్య, ఇరుగురాల శ్రావణ్, పార్నంది జస్వంత్, యాదండ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## పార్కులు రోడ్లుల సమస్యలు పరిష్కరించాలని దేప
## భాస్కర్ రెడ్డిని కలిసిన నాయకులు

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ లోని పలు కాలనీ సమస్యల పరిష్కారానికై మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పార్కు, రోడ్ల సమస్యల పరిష్కారానికై సహకరించిన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. వెంటనే క్షేత్ర స్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది..వినాయక చవితి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణనాథుని ఆరాధించాలని నియోజకవర్గ ప్రజలందరిపై గణనాథుడి ఆశీస్సులు ఉండాలని, మీరు తలపెట్టే ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, భరద్వాజ్, రామారావు, సాయి, శ్యాంసుందర్, పెద్దవూర సైదులు,దుర్గాప్రసాద్, శ్రీనివాస్,విజయలక్ష్మి, సుజాత రెడ్డి, జగిని ఉమా మరియు తదితరులు పాల్గొన్నారు..

# మోదీ కానుకగా సైకిళ్ల పంపిణీ





మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలంలో ముత్యంపేట గ్రామంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన ముత్యంపేట కార్యదర్శి ఎం స్వప్న. ప్రధానోపాధ్యాయులు ఈ రాజయ్య. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు.. మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగానే మల్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను మంగళవారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు తెలిపారు. మల్యాల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోజున సైకిళ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమనికి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత సైకిళ్లను దశలవారీగా పంపిణీచేయడం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. సామ మైపాల్ రెడ్డి. బొట్ల ప్రసాద్. కిల్లేటి రమేష్. పన్నాటి మల్లేశం. పొనుగంటి గౌతం. కట్కం లత. పొనుగంటి రమేష్. సంత శ్రీకాంత్. గుర్రం శ్రీధర్ గౌడ్. పొనుగంటి రాఘవేంద్ర. స్కూలు విద్యార్థులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాసిపేట మండలంలో నవభారత్ సాక్షరత కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా కాసిపేట కాసిపేట మండలంలోని ముత్యంపల్లి రైతు వేదికలో నవభారత్ సాక్షరత కార్యక్రమ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమ అధ్యక్షులు మండల విద్యాధికారి ముక్తవరపు వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ భారతదేశంలో 100% అక్షరాస్యత సాధించడానికి ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడింది అని తెలియజేశారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అక్షరాస్యతలో ముందు ఉంచడానికి చదువుకున్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.వివిధ కారణాల వలన చదువు ఆపేసిన వారు, 15 సంవత్సరాలు పైబడిన చదువుకోని వయోజనులంతా ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకునే అవకాశం ఉంది అని తెలియజేశారు. ఉల్లాస్ ద్వారా ప్రాథమిక అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు నిరంతర విద్యను పొందవచ్చును అని తెలియజేశారు. తద్వారా టాస్ లో నమోదయి పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను సాధించవచ్చు అని తెలియజేశారుపాఠ్యపుస్తక పరిచయం,ప్రేరణ,ఎన్ఐఓఎస్ ,స్వచ్ఛంద బోధకులు అనేక అంశాల మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో 22 గ్రామపంచాయతీల వి ఓ ఏ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం-మట్టి వినాయాకులనే పూజిద్దాం:




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి) పర్యావరణాన్ని కాపాడేందుకు అందరం మట్టి వినాయకులను పూజిద్దామని మోకిలకు చెందిన నిఖిల కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ యాజమాన్యం వారు శ్రీనివాస్ చౌదరి, మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ పాఠశాలలో విద్యార్థులకు మట్టి వినాయకులను ఎన్ సిడి యాజమాన్యం పంపిణీ చేశారు. రసాయనాలతో కూడిన విగ్రహాలు పర్యావరణానికి హాని కల్గిస్తాయన్నారు. సహజ సిద్ధమైన మట్టితో కూడిన విగ్రహాలను పూజిద్దామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి, శ్రీనివాస్ చౌదరి, మహేష్, కృష్ణయ్య, రఘునందన్ రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, యాదయ్య, జగదాంబ, శ్రీను, జంగయ్య, రాధా, ఇందిరాబా బాయ్, స్వప్న ఉన్నారు.



## డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం




( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:)రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందకూరు మండలం, నేదునూరు గ్రామంలో డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం తో పాటు డ్రోన్ తో నానో ఎరువుల పిచికారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం కందుకూరు మండలం వ్యవసాయ అధికారిని వై. లావణ్య మరియు సీఆర్ఐడిఏ (సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్), కేవీకే రంగారెడ్డి ఆద్వర్యం లో జరిగింది సంయుక్తంగా రైతులలో డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నిర్వహించాయి. రైతులకు డ్రోన్ స్ప్రేయింగ్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా సమానంగా ఎరువులు/పెస్టిసైడ్లు పడడం,తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం కవర్ చేయడం,శ్రమ తగ్గడం, రసాయనాల ప్రభావం నుండి భద్రత,ఉత్పాదకత పెరుగుదల, ఖర్చులు తగ్గించడం వంటి ప్రయోజనాలు వివరించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరయ్యారు:డా. చంద్రకాంత్ ఎం.హెచ్, హెడ్ కేవీకే , డా. ఎస్. విజయ్‌కుమార్ వ్యవసాయ ఇంజనీరింగ్) డా. టి.వి.రావు, ప్రధాన శాస్త్రవేత్త, క్రీడా డా. భార్గవి, శాస్త్రవేత్త (అగ్రానమీ) డా. గౌతమ్ వీర్ చౌహాన్, ఎస్ఎమ్ఎస్ (అగ్రానమీ) జి. రాజు, టెక్నికల్ ఆఫీసర్ వ్యవసాయ అధికారులు వై. లావణ్య , కందకూరు మండలం అదేవిధంగా యువ ప్రొఫెషనల్స్ డి. సునీత్ మరియు డి. సాయికుమార్ కూడా ఈ అవగాహన కార్యక్రమంలో సక్రియంగా పాల్గొన్నారు. మొత్తం 7 మంది రైతుల్లో 4 మంది మొక్కజొన్న పంట రైతులు, 3 మంది వరి పంట రైతుల వద్ద పిచికారీ చేయడం జరిగింది."స్థానిక రైతులు మల్లేశ్, మత్యాస్ రెడ్డి, అంజయ్య, సామ్యూల్ రెడ్డి 30 మంది రైతులు హాజరయ్యారు. తదితరులు ప్రత్యక్ష ప్రదర్శనలో పాల్గొని ప్రయోజనాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతికత ఆధారిత వ్యవసాయ పద్ధతులు అవలంబించడం రైతుల ఉత్పాదకత పెంచడంతో పాటు, ఖర్చులను తగ్గించడంలో కీలకమని సందేశం ఇవ్వబడింది.కార్యక్రమంలో భాగంగా వరి మరియు మక్కజొన్న పొలాలలో ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించబడింది.



# మట్టి వినాయకున్ని పూజిద్దాం

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా కాసిపేట కాసిపేట మండలంలోని ముత్యంపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో వినాయక చవితి పండుగను పునస్కరించుకొని మట్టి వినాయకులను తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో చేసిన వినాయకులు, పెద్దపెద్ద వినాయకులను తయారు చేసిన నదులలో చెరువులలో వేయడం వల్ల వచ్చే నష్టాలను కాలుష్యాన్ని వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు మట్టి వినాయకుడే ముద్దు, పెద్ద విగ్రహం కన్నా చిన్న విగ్రహం మిన్న అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసిపేట మండల విద్యాధికారి ముక్తవరపు వెంకటేశ్వర స్వామి, పుష్పలత, శాంకరి, కృష్ణ గోపాల్ , కృష్ణ గోపాల్ ,తిరుపతి చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు వాడవాడల కొలువుదీరనున్న గణనాథులు



ఆగస్టు 26 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రం అలాగే మండల పరిసరాల గ్రామాలలో ఊరూరా,వాడవాడలా కొలువుదీరనున్న గణనాథులు, సృష్టిలోనే ప్రథమ తొలి పూజలు అందుకుంటున్న విగ్నేశ్వరులు,ఈ సంవత్సరం కూడా ప్రథమ పూజలు అందుకొని ప్రజలను సుఖశాంతులను అందించాలని ప్రజల కోరిక, ప్రతి ఒక్కరు ఎంతో భక్తి శ్రద్ధలతో,నిష్టతో నియమాలతో,పూజించే గణనాథులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రజలకు భక్తులకు కోరిన కోరికలు నెరవేరుస్తూ,నవరాత్రులు పూజలు అందుకొని అందరికీ సకల విద్య బుద్ధులు,ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని కోరుకుందాం,జై..బోలో..విఘ్నేశ్వర మహారాజ్..కి..జై...



## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

ఆగస్టు 26 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రం లో బ్రిలియంట్ పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాలు తయారు చేయించడం జరిగినది.దీనిలో భాగంగా ప్రస్తుత రోజుల్లో అందరు ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ విగ్రహాలు ప్రతిష్టిస్తున్నారు,కావున ఆ విగ్రహాల వలన కలిగే నష్టాలు మరియు మట్టి గణపతి విగ్రహాల ప్రాముఖ్యతాను తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పావని కొటేషశ్వరి,టీచర్స్ యాదగిరి,సూర్య,రజిత, వైష్ణవి,విజయ,లావణ్య, నాగరాణి,మెహరాజ్, నాగలక్ష్మి,గౌతమి,మౌనిక, అశ్విని,ఉమ,స్వప్న,అఖిల, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,



## చిన్న మధ్య తరహా పత్రికల రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన టిజేయు సభ్యులు

ఆగస్టు 26 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల కమిటీ తరఫున భువనగిరి పట్టణ కేంద్రంలో చిన్న మధ్య తరహా పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబుని ఆత్మకూరు మండలానికి చెందిన జర్నలిస్టులు గడ్డం నాగరాజు,గుర్రం మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు,ఈ సందర్భంగా సయ్యద్ యూసుఫ్ బాబు మాట్లాడుతూ చిన్న మధ్య తరహా దిన పత్రికల్లో పనిచేస్తున్న విలేకరులకు అండగా ఉంటామని హామీ ఇస్తూ,కానున్న రోజులలో చిన్న పత్రికలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పత్రికా స్వేచ్ఛకు ఎలాంటి భంగం కలిగిన,ప్రతి ఒక్కరికి యూనియన్ తరపున అండగా ఉంటానని అన్నారు,

## గణేష్ మండపాల నిర్వాహకులు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల:ఆదిభట్ల పోలీసు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలు ఏర్పాటు చేసిన నిర్వహకులకు, ఆదిభట్ల సీఐ రవికుమార్ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రులు నిమజ్జనం ను జరపబోవు సమయాలలో హై కోర్ట్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఉత్తర్వులు ప్రకారం మ్యూజిక్ పరికరాల ద్వారా పెద్ద పెద్ద శబ్దాలు చేయడం, డీజేలు లు వాడటం, ఇతర శబ్దా ద్వారా శబ్దాలు చేయడం, రోడ్ల మీద పెద్ద పెద్ద శబ్దాలు తో మందుగుండు సామగ్రి పేల్చడం నిషేదము. ఎవరైన ఉత్తర్వులు అతిక్రమించి శబ్ద కాలుష్యానికి పాల్పడినట్లైతే వారిమీద చట్ట ప్రకారం చర్య తీసుకోబడును. మండప నిర్వాహక కమిటీ దీనికి పూర్తి భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. నిర్వాహక కమిటీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు. మండపాలను విద్యుత్ లైన్ల క్రింద లేదా విద్యుత్ లైన్లకు/ట్రాన్స్ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయరాదు.మండపాలలో %జుూజదీ (జుఖతీష్ట్ర ూముఎుస్త్రవ జఱతీఎబఱ దీతీముఎవతీ%) అవసరమైన ఎంసిబి లను ఏర్పాటు చేయాలి.మండపాల వైరింగు లైసెన్స్ పొందిన ఎలక్ట్రిషియన్ ద్వారానే చేయాలి. వైరింగ్ ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలి.కనెక్ట్ అయిన లోడుకు సరిపోయే రేటెడ్ కేబుల్ వైర్లు, సరైన ఇన్సులేషన్ తో ఉపయోగించాలి. సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయరాదు.విద్యుత్ వైర్లు ఇనుప పైపులకు తగలకుండా చూడాలి. అవసరమైతే తగిన ఇన్సులేషన్ పెట్టాలి.వైర్లు నేలమీద వేయరాదు. తప్పనిసరిగా వేయాల్సివస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.సరైన ఎర్తింగ్తో 3-పిన్ ప్లగ్లు ఉపయోగించాలి.మండపాల నిర్మాణంలో ఇనుప పైపులు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్ధంతో కవర్ చేయాలి.సర్వీస్ వైరు పోలుకు ఫిక్స్ చేసిన తర్వాత, సంబంధిత లైన్మన్ లేదా %జీూవీ% అనుమతి లేకుండా మార్పులు చేయరాదు .ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.పైన తెలపబడిన జాగ్రత్తలు తీసుకొని ఎడల అక్కడ ఎటువంటి ప్రమాదాలు లు జరిగిన మండప నిర్వాహక కమిటీ దీనికి పూర్తి భాధ్యత వహించాల్సి ఉంటుందని, వారి మీద చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని తెలిపారు. మండప నిర్వాహక కమిటీ సభ్యులు ఆదిభట్ల పోలీసు వారి సూచనలు పాటించి, పోలీసు వారికి సహకరించి గణపతి నవరాత్రులు, నిమజ్జనం ను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# పాఠశాలను సందర్శించిన

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందెల శ్రీరాములు యాదవ్





( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్ర సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులకు విద్యతో పాటు.. సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీ సరస్వతీ శిశుమందిరాలు అని...కేవలం చదువుకే పరిమితం కాకుండా.. ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, కుండే వెంకటేష్, తోట అరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### సిపిఎం నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తూ

## తుర్కయాంజాల్ చౌరస్తాలో నిరసన

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: సీలింగ్ పట్టా రైతులకు ప్రభుత్వం వెంటనే పాస్ బుక్ లను ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలోని రైతులతో కలిసి సీలింగ్ భూములను పరిశీలించేందుకు ర్యాలీగా వెళ్తున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ,ఏర్పుల నర్సింహ పార్టీ జిల్లా నాయకులు స్థానిక రైతులు ప్రజలను పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తామని, అధికారంలోకి వొచ్చి ఇప్పుడు నియంతృత్వంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. స్థానిక రైతులు న్యాయబద్ధంగా వారికి 1991లో అప్పటి ప్రభుత్వం 125 మంది రైతులకు సీలింగ్ భూముల పట్టాలు ఇచ్చిందని, అందులో కొందరికి పట్టా పాస్ బుక్ లు సైతం ఉన్నాయన్నారు. కొత్త చట్టం తెచ్చిన తర్వాత పాస్ బుక్ లను ఇవ్వకుండా, రైతుల వివరాలను ఆన్ లైన్ లో చేర్చకుండా తాత్సారం చేస్తూ, ఇప్పుడు భూముల ధరలు పెరగడంతో కొందరు రాజకీయ నాయకులు అధికారులతో కుమ్మక్కై పేదల భూములను లాక్కుని మొదలెట్టడం అన్యాయమని అన్నారు. ఈ విషయంపై రైతులకు న్యాయం చేయాలని, ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు నిబంధకాండను కొనసాగించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో పాటు పార్టీ నాయకులను రైతులకు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. వెంటనే రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బడుగు శంకరయ్య, అరెడ్ల మాధవరెడ్డి, ఐతరాజ్ కృష్ణ, పగిల్ల మధు, ప్రశాంత్ ,చిట్టిబాబు, కృష్ణ , సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### కొండగట్టు అంజన్న ఆలయానికి

## పోటెత్తిన భక్తులు

మన సాక్షి గొంతుక / మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి స్వామివారికి ప్రీతికరమైన రోజు మంగళవారం భక్తులు పోటెత్తారు.ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు లడ్డూ ప్రసాదం కౌంటర్ దగ్గర అధిక సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు. ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.



### మండల స్థాయి బోధనాభ్యసన

## మేళా ఆకట్టుకుంది

మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్, ప్రతినిధి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బోధనాభ్యసన సామాగ్రి (టిఎల్ఎం) మేళా విశేషంగా ఆకట్టుకుంది. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సృజనాత్మకంగా తయారు చేసిన పలు బోధనోపకరణాలను స్టాళ్ల రూపంలో ప్రదర్శించారు.

మేళాలో స్టాళ్లను పరిశీలించిన ఎంఈఓ రాజు నాయక్, న్యాయనిర్ణేతలు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రకాశ్ విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బోధనాభ్యసన సామాగ్రి వాడటం ద్వారా విద్యార్థులు పాఠాలను సులభంగా అర్థం చేసుకుంటారని, ఇటువంటి మేళాలు విద్యార్థుల్లో ప్రయోగాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

పోటీలో మహమ్మదాబాద్ ప్రాథమిక పాఠశాల నెంబర్ 2, ప్రాథమిక పాఠశాల నెంబర్ 1, సంగాయిపల్లి పాఠశాలలు మొదటి బహుమతి అందుకోగా, దేశాయిపల్లి, నంచర్ల, లింగాయపల్లి పాఠశాలలు ద్వితీయ బహుమతికి ఎంపికయ్యాయి.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్, భీమ్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య, అన్నపూర్ణ, సురేందర్ రెడ్డి, అంజ్య, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ



షాద్‌నగర్, ఆగస్టు 26 (మన సాక్షి గొంతుక):కేశంపేట మండలంలోని లింగంధన గ్రామానికి చెందిన నాగిళ్ల మైసయ్య భార్య నాగిళ్ల కిష్టమ్మ (60) అనారోగ్యంతో బాధపడుతూ 24-08-2025న కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.మాజీ జెడ్పిటిసి సభ్యులు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ.5,000, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బండేలా రాజేందర్ రెడ్డి రూ.5,000, లింగంధన మాజీ సర్పంచ్ నాగిళ్ల ప్రతాప్ రూ.2,000, యువ కాంగ్రెస్ నాయకుడు నాగిళ్ల వినయ్ రూ.1,000 సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లికంటి బాలయ్య, సీనియర్ నాయకులు గొడుగు గుమ్మడయ్య, నాగల బలరాం, నాగిర్ల నరసింహ, నాగిళ్ల పురుషోత్తం, ఎం. వెంకటయ్య, గొడుగు యాదయ్య, కోల గుమ్మడయ్య, రామపురం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## పుస్కూరి విక్రమ్ రావుని
## భారీ మెజార్టీతో గెలిపించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: దేవాపూర్, ఆగస్టు 26.దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో ఈ నెల 29న జరగబోవు లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో భాగంగా కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్ కుమార్ బలపరుస్తున్న యూనియన్ అధ్యక్ష అభ్యర్తి పుస్కూరి విక్రమ్ రావ్ ని భారీ మెజారిటిట్ గెలిపించాలని, సిమెంట్ కంపెనీ ప్రధాన ద్వారం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ బహిరంగ సభ దిశగా నిర్వహిస్తున్న గేట్ మీటింగ్ కి రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ టీపీసీసీ సభ్యులు రఘునాథ్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య ఆధ్వర్యంలో సుమారు 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై పుస్కూరి విక్రమ్ రావ్ పులి గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపు రాజం, వేల్పులసత్యనారాయణ యాదవ్,కట్ల రమేష్ యాదవ్,పలిగిరి కనకరాజు, సురేష్, యువ నాయకులు భువనగిరి రవీందర్, గొల్ల మల్లేష్,కిట్టు, స్వామి, పోగుల లచ్చన్న, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి బోధనాభ్యసన
## మేళా ఆకట్టుకుంది

మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్, ప్రతినిధి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బోధనాభ్యసన సామాగ్రి (టిఎల్ఎం) మేళా విశేషంగా ఆకట్టుకుంది. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సృజనాత్మకంగా తయారు చేసిన పలు బోధనోపకరణాలను స్టాళ్ల రూపంలో ప్రదర్శించారు.మేళాలో స్టాళ్లను పరిశీలించిన ఎంఈఓ రాజు నాయక్, న్యాయనిర్ణేతలు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రకాశ్ విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బోధనాభ్యసన సామాగ్రి వాడటం ద్వారా విద్యార్థులు పాఠాలను సులభంగా అర్థం చేసుకుంటారని, ఇటువంటి మేళాలు విద్యార్థుల్లో ప్రయోగాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.పోటీలో మహమ్మదాబాద్ ప్రాథమిక పాఠశాల నెంబర్ 2, ప్రాథమిక పాఠశాల నెంబర్ 1, సంగాయిపల్లి పాఠశాలలు మొదటి బహుమతి అందుకోగా, దేశాయిపల్లి, నంచర్ల, లింగాయపల్లి పాఠశాలలు ద్వితీయ బహుమతికి ఎంపికయ్యాయి.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్, భీమ్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య, అన్నపూర్ణ, సురేందర్ రెడ్డి, అంజ్య, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను అందజేసిన
## మహేశ్వరం డిసిపి సునీతరెడ్డి

(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది అనంతరం డిసిపి సునీత రెడ్డికి మట్టి వినాయకుడిని మహేశ్వరం నాయకులు అందజేసి మహేశ్వరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని నాయకులు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ని కోరారు అలాగే... మహేశ్వరం సిఐ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని.. మాట్లాడుతూ మహేశ్వరం మండల కేంద్రంలో.. అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది నాయకులు అందరూ కలిసి డిసిపి సునీత రెడ్డికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర సేవా సమితి ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మధిర పట్టణంలోని విగ్నేశ్వర దేవాలయం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మధిర పట్టణానికి చెందిన భవిష్య ఏజెన్సీ మంద రామకృష్ణ,వందనపు శ్రీనివాసరావు,దాచేపల్లి రాము, చెడే రామ కోటేశ్వరరావు, సామినేని రామనాథం,మువ్వా రామకృష్ణల ఆర్థిక సహకారంతో మట్టి వినాయక విగ్రహములకు భక్తులకు అందించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మాట్లాడుతూ రంగురంగుల విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలే ముద్దు,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లాంటి రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం పెరిగి ,జీవ జాలానికి ప్రమాదం ఏర్పడటంతో పాటు రసాయనిక రంగు వాడకం ఆరోగ్య పరంగా కూడా ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.మధిర సేవాసమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో పల్ల పోతు ప్రసాదరావు,మువ్వా రామకృష్ణ,లింగంపల్లి అప్పారావు, యర్రా లక్ష్మణరావు,వందనపు శ్రీనివాసరావు,కుంచం కృష్ణారావు, షేక్ జహంగీర్,దాచేపల్లి రాము, చెడే రామ కోటేశ్వరరావు,చల్లా సత్యనారాయణ,బాణాల శంకరాచారి,కొత్తూరు నరసింహారావు,బత్తుల శ్రీనివాసరావు,చలువాది వరుణ్, వేముల నవీన్ కుమార్,వనపర్తి కళావతి తదితరులు పాల్గొన్నారు.


## గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా
## విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
### తిరుమలాయపాలెం ఏఈ ప్రభాకర్ రావు

తిరుమలాయపాలెం ఆగస్టు 26 (మన సాక్షి గొంతుక) రేపటి నుండి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో భాగంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా గణేష్ మండపాల వద్ద మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, పై తిరుమలాయపాలెం విద్యుత్ శాఖ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ రావు బచ్చోడు ఎలక్ట్రిసిటీ ఏఈ షేక్ మునీర్ పాషా తమ సిబ్బంది, తీసుకోల్సిన భద్రత పరంగా సూచనలు ఈ క్రింది విధంగా సూచించారు . గణేష్ మండపాల నిర్వాహకులు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు సూచనలు:

విద్యుత్ లైన్ల కింద లేదా విద్యుత్ లైన్ల దగ్గర లేదా ట్రాన్స్ఫార్మర్ల దగ్గర మండపాల ఏర్పాటు చేయకూడదు. మండపాల వద్ద నాణ్యత గల %జూజదీ% (ఎర్త్ లీకేజ్ సర్క్యూట్ బ్రేకర్) , అవసరమైన %వీజదీ% లను అమర్చుకోవాలి .మండపాల వైరింగ్ లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్‌తో చేయించుకోవాలి . వైరింగ్‌లో జాయింట్లు లేకుండా ఉండేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలి.

రేటెడ్ కేబుల్ వైర్లు , ఇన్సులేషన్‌తో కనెక్ట్ చేయబడిన లోడ్ల ప్రకారం ఉపయోగించాలి.తీగలకు హుక్కింగ్ లు వేయకూడదు . విద్యుత్ వైర్లు ఇనుప పైపులను తాకకూడదు. అవసరమైతే, తాకే ప్రదేశాలలో సరైన ఇన్సులేషన్ ఉండేటట్లు వైరింగ్ ఉండాలి .వైర్లను నేలపై తాకకుండా చూసుకోవాలి . తప్పనిసరి అయితే మాత్రమే జాయింట్ లు లేకుండా వైర్లు వెళ్లేలా సరైన జాగ్రత్తలు తీసుకోవాలి.సరైన ఎర్తింగ్‌తో త్రి పిన్ ప్లగ్‌లను ఉపయోగించండి.మండపాల నిర్మాణం కోసం ఏదైనా ఇనుప పైపులను ఉపయోగిస్తే, విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ను నివారించడానికి వాటిని ఇన్సులేటెడ్ మెటీరియల్‌తో కప్పాలి. సర్వీస్ వైర్‌ను స్తంభానికి బిగించిన తర్వాత, సంబంధిత ప్రాంత లైన్‌మెన్ లేదా %జీవీ%కి తెలియజేయకుండా ఎటువంటి మార్పులు చేయకూడదు.ఏదైనా ఇన్వర్టర్ లేదా జనరేటర్ ఉపయోగించినట్లయితే, రిటర్న్ కరెంట్ వెళ్లకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. అన్ని ఇన్‌స్టాలేషన్‌లు సరిగ్గా, పరిపూర్ణంగా ఉండేలా చూసుకోండి. తడి చేతులతో విద్యుత్ స్విచ్‌లు/స్విచ్ బోర్డులు లేదా ఏదైనా విద్యుత్ పరికరాలను తాకవద్దు.పిల్లల భద్రత కోసం సరైన ఎత్తులో స్విచ్ బోర్డులను అమర్చండి. ప్రతి గణేష్ మండపాల వద్ద భద్రతా జాగ్రత్తలు ఫ్లెక్సీలు / పోస్టర్‌లను ఏర్పాటు చేయండి.మండపాల విద్యుత్ సరఫరా ఇచ్చే ముందు, వైరింగ్‌ను సంబంధిత ప్రాంత %ాడవీ% సిబ్బంది తనిఖీ చేయాలి. ప్రతి మండపాల ప్రవేశద్వారం వద్ద, అవసరమైన సహాయం కోసం %చీూణజూ% టోల్‌ఫ్రీ నంబర్ 1912, సంబంధిత %ూజు%ఆపరేషన్ మరియు ఏరియా లైన్‌మెన్, %జీవీ% ఫోన్ నంబర్‌లను ఉండాలి. గణేష్ మండపాల వద్ద లేదా గణేష్ విగ్రహాల సమయంలో లేదా నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్ ప్రమాదాన్ని నివారించడానికి ప్రతి ఒకరు జాగ్రత్త వహించాలని తిరుమలాయపాలెం ఏ ఈ ప్రభాకర్ రావు బచ్చోడు ఏఈ మున్నీర్ పాషా కోరుతున్నారు.

## "ఫెడరేషన్" లో నియంతృత్వ పోకడల్లేవ్..!
### టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య





షాద్ నగర్. ఆగస్టు 26(మన సాక్షి గొంతుక)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో ఇలాంటి నియంతృత్వ పోకడలు లేవని, జర్నలిస్టుల ఐక్యతనే సంఘం బలం బలగమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి వద్ద పావని ఫామ్ హౌజ్ లో రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫెడరేషన్ మూడవ మహాసభల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘు రాజశేఖర్ లు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, ఎం. సైదులు ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుండి ఫెడరేషన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు గణేష్, శ్రీనివాసాచారి, చంద్రశేఖర్, సురేష్, ఎండి ఖాజా పాషా (కేపీ) జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు పలువురు నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు ఇతర జర్నలిస్టులు తమ అభిప్రాయాలను సద దృష్టికి తెచ్చారు. అనంతరం ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. వచ్చే నెల త్వరలోనే నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ బలోపేతం చేద్దామంటూ జర్నలిస్టులను కోరారు. జర్నలిస్ట్ హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. నియంతృత్వ ధోరణి పోకడలకు టిడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. నిబద్ధతతో పనిచేసే వారికి సంఘంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. జర్నలిస్టుల అభీష్టం మేరకే కమిటీల ఎన్నిక ఉంటుందని గుత్తాధిపత్యం, ఇతర రికమండేషన్లు చెల్లవని చెప్పారు. పనిచేసే వారికి పదవులు లభిస్తాయని సంఘం వారికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఇతర సంఘాలలో ఇలాంటివి చాలా అరుదని అన్నారు. ఇష్ట రాజ్యాంగ ఏకచత్రాధిపత్యంతో సొంత నిర్ణయాలు చలామణి అవుతాయని కానీ ఫెడరేషన్ మాత్రం ఒక నిజాయితీ నిబద్ధత కలిగి ఉంటుందని గుర్తు చేశారు. ఫెడరేషన్ గత కొద్ది కాలంలో పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాల నుండి వలసలు పెరిగాయని జర్నలిస్టులు నిబద్ధత కలిగిన ఫెడరేషన్ సంఘానికి మద్దతుగా వస్తున్నారని ఇది ఎంతో శుభ పరిణామం అని బసవ పున్నయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు ఏ ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీకి అభ్యంతరం లేదని జర్నలిస్టుల అభిప్రాయమే రాష్ట్ర కమిటీ అభిప్రాయం అని స్పష్టం చేశారు. సంఘంలోని జర్నలిస్టుల్లో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఇతర సంఘాల నాయకులు కుట్ర పన్నుతున్నారని వారి బారిన పడకూడదని సూచించారు. కనివిని ఎరుగని రీతిలో ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలు జరగాలన్నదే తమఅభిమతం అని తెలిపారు.రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో తమ సంఘం తడాఖాను చూపిస్తామని రంగారెడ్డి జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సైదులు ధీమా వ్యక్తం చేశారు.



# టీ ఎల్ ఎం మేళా విజయవంతం

మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్/గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టీ ఎల్ ఎం మేళాను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందు మండల ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, ఎంఈఓ రుద్రారం జనార్ధన్, గండీడ్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ, సల్కార్పేట్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయలక్ష్మి, వెన్నచేడ్ కాంప్లెక్స్ హెచ్ఎం రవిబాబు జ్యోతి ప్రజ్వలన చేసి మేళాకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా టీజీ యూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హీరాలాల్, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు ఎ.శ్రీనివాస్ రెడ్డి, టి ఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, పి ఆర్ టి యు తెలంగాణ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, టీజీయుఎస్ మండల అధ్యక్షులు రవీందర్, సి పి ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య, ఆర్పి ఇబ్రాహీం బాద్ కృష్ణారెడ్డి తదితర సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తమ సృజనాత్మక బోధనోపకరణాలను ప్రదర్శించగా, అవి ఆకట్టుకున్నాయి. విద్యార్థుల అభ్యాసన పటిమ పెంపొందించడంలో టీ ఎల్ ఎం మేళాలు ఎంతో ఉపయుక్తమని వక్తలు పేర్కొన్నారు.



# క్విజ్ పోటీలు నిర్వహించిన దిశ టీజీసాక్స్

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 విజయ భాస్కర్ జోగులాంబ గద్వాల జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకేషనల్ కాలేజ్ మరియు శ్రీ విద్య ఒకేషనల్ కాలేజ్ నందు హెచ్ఐవి ఎయిడ్స్ పై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది విద్యార్థులలో హెచ్ఐవి పై అవగాహన పెంపొందించడం కు మరియు ఇతర వ్యాధులపై అవగాహన కల్పించడం కొరకు తెలంగాణ ఎయిడ్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో దిశా నగర్ కర్నూల్ జోగులాంబ గద్వాల జిల్లా వారి సహకారంతో ఈ క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో దిశ సిపిఎం రమేష్ సి ఎస్ ఓ రివిందర్ రెడ్డి డి ఎం డి ఓ సాయి కుమార్ ఐసిటిసి కౌన్సిలర్ ఫరీదుద్దీన్ పి పి టి సి కౌన్సిలర్ లక్ష్మీనారాయణ డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ అశోక్ కుమార్ ఏఆర్టి స్టాఫ్ నర్స్ సుకన్య మరియు హోప్ ఎన్జీవో సభ్యులు మరియు కాలేజీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగినది




# మట్టి వినాయకులను పూజిద్దాం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)

మట్టి వినాయకుల పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని రేవతి హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు అన్నారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి స్కూల్లో మంగళవారం మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్య తన్నారు. మట్టి వినా యకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. చెరువులను కలుషితం చేయకుండావీలైనంత వరకు మట్టి వినాయకులను మన స్వగృహ ప్రాంగణంలోనే నిమజ్జనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ శేఖర్ అకాడమిక్ డైరెక్టర్ పావని ఇన్చార్జి అర్చన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మట్టిని దేవునిగా చేద్దాం భక్తిని పూజగా అర్పిద్దాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:మట్టిని దేవునిగా చేద్దాం, భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనములోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వినాయక చవితికి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ వెంకట నర్సయ్య, ఏ ఇ ఎస్. ఆర్. మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

## సీనియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య




మన సాక్షి గొంతుక న్యూస్/గంగాధర: తెలుగు ప్రజలందరు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సినియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య కోరారు.భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ప్రజలను ఏకం చేసేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 సంవత్సరంలో గణేష్ చతుర్ధి వేడుకలను ప్రారంభించారు.ఆంగ్లేయులు నాడు భారత ప్రజలు ఏకం కాకుండ సభలు,సమావేశములు జరుపకుండ నిషేధించారు.తిలక్ లాంటి వారు ఆలోచించి గణపతి ఉత్సవాలతో నాటి ప్రజలను ఏకం చేశారు.అప్పటి నుండి దేశ వ్యాప్తంగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా,అలాగే హిందు మతంకు ఆనూకులంగా ప్రతి సంవత్సరం తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాల నిర్వహణ బాధ్యత మనదే.గణపతి నవరాత్రి ఉత్సవాలలో చిన్న పిల్లల నుండి పండు ముసలి వరకు ప్రతి వారు ఈ పండుగను జరుపుకోవాలని సినియర్ ఆడ్వకేట్ కోలకాని భూమయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో సమస్యలను పరిష్కరించాలి...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో మండలంలోని సమస్యల గురించి మండల తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ రైతులకు సన్న వడ్ల కు బోనస్ 500 ఇస్తానని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కాబట్టి ఇంతవరకు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య మరియు మండల కేంద్రంలో మరియు మండలం లోని అన్ని గ్రామాలలో అన్ని బీటీ రోడ్లు ధ్వంసం అయినాయి. కాబట్టి వాటి స్థానం లో కొత్త రోడ్లు వేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. అలాగే స్థానిక సంస్థ ఎన్నికలు తొందరగా నిర్వహించాలని. మరియు ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు నింపాలని వారి డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లలో వారి కార్యకర్తకు మాత్రమే ఇందిరమ్మా మీ ఇల్ల ను మంజూరు చేయడం సిగ్గు చేయడానికి అన్నారు, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు,అలాగే ప్రతి గ్రామంలో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి. బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గద్ద రాజు, జలంధర్ ఉపాధ్యక్షులు చక్రపాణి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కక్కర్ల గణేష్, జిల్లా నాయకులు బేజాడి సిద్ధులు, చిమ్ముల నరేందర్ రెడ్డి, చంద్రమౌళి , శీలం కోటి రాజు, మరియు నాయకులు కనకయ్య, రాము, పిట్టల ఎల్లయ్య,రాంబాబు, కిషన్, భాస్కర్,మల్లేష్ మరియు బూత్ అధ్యక్షులు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.